
క్రైస్ కథోత్సవం - 2006
కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# తల్లిచీర




ఎల్.ఆర్.స్వామి

"ఏమండి, ఈ చీర చూసారా ?" సరిత అడిగింది.

కిటికీ నుంచి రోడ్డు చూస్తూ నిలుచున్న రామయ్య ఆ మాటలు పట్టించుకోలేదు.

బ్రతుకు వేడికి సతమతమయ్యే ప్రపంచం వేడి గాలితో నిట్టూరుస్తోంది. వైశాఖ మాసపు ఎండకి జీవకళ కోల్పోయి, రోడ్డువారగా నిలబడి వున్న లేత నేరేడు చెట్టు తన జీవితానికి ప్రతీకగా తోచింది రామయ్యకి. పళ్ళు లేవని తెలిసినా, మళ్ళీ మళ్ళీ ఆ చెట్టు మీద వాలి పళ్ళ కోసం వెతుకుతోంది ఒక చిలుక.

"ఏమండి, మిమ్మలనే....." సరిత మళ్ళీ అంది. "ఒకసారి ఇలా చూడరూ.... ఈ మూడింటిలో నాకే చీర నప్పుతుందో చెప్పరూ".

యధాలాపంగా వెనక్కు తిరిగాడు రామయ్య. నవారు మంచం మీద మూడు చీరలున్నాయి.

"ఈ చీర నాకు బాగుంటుంది కదండి...." ఒక చీర చూపిస్తూ గోముగా అడిగింది, ఆమె.

భార్య మాటలకు బదులు పలకలేదు రామయ్య. మరునాటికి కావాలసిన డబ్బు సమకూర్చటం గురించి ఆలోచిస్తున్నాడు అతడు.

"ఈ మనిషి ఎప్పుడూ ఇంతే; ఉలుకు పలుకు వుండదు" చిరుబురులాడింది సరిత." ఈయన్ని అడగటం నాదే తప్పు."

"ఇప్పుడు ఈ చీర గోలయేమిటే....?" నిరుత్సాహంగా అడిగాడు రామయ్య. అమ్మ పోయాక పధ్ధోరోజు రేపు. రేపటి ఖర్చులు ఎలా సర్దుకోవాలని నేను ఆలోచిస్తూవుంటే..."

"నేనేమైనా కొత్తచీర కొనమన్నానా ఏంటి? అడిగినప్పుడు ఏదో

## యువతా....

**నువ్వు** ముట్టుకుంటే పాషాణం
ఎండాకాలంలో పుచ్చకాయలా విచ్చుకోవాలి
నువ్వు పాదమిడితే పాతాళం
ఎడారి పయనంలో గంగాజలం పుచ్చుకోవాలి
నువ్వు చెయ్యెత్తితే ఎవరెస్ట్ శిఖరం
నీ చూపుడు వేలుకి విజయకేతనంలా
గుచ్చుకోవాలి
నువ్వు గొంతు విప్పితే నంగి నంగి మాటలు
నిట్టూర్పుల కట్లు విప్పుకొని నిటారు
వెన్నెముకల్ని తెచ్చుకోవాలి
నువ్వు పాటపాడితే నిరాశసముద్రం
తోక తొక్కిన త్రాచులా లేచి ఆకాశ పుష్పం
తురుముకోవాలి.
నువ్వు కన్నేస్తే అసాధ్యకన్య
సుసాధ్య జున్నై నీ అలవోక నాలుక్కి
విజయాల రుచులవ్వాలి
నువ్విప్పుడు దినపత్రిక కొనసాగే
వెనకపేజీ సిన్మా, క్రికెట్ తారల
కనులలో కనులు కలుపుతుండ బట్టే కదా
మొదటి పేజీలో వాళ్ళు
తమ అనుకూల వార్తలు రాసుకుంటున్నారు
నీ చెవిలో సెల్‌పువ్వు పెట్టి
సెజ్‌భూములు ఇండోనేషియా సలీంలకి
ఇనాంగా ఇస్తున్నారు
నీ చేతిలో చిన్నకారు బొమ్మలు పెట్టి
స్వేద భూముల్ని టాటా పూజారులకే
నైవేద్యంగా పెడుతున్నారు ఎర్రదేవుళ్ళు
నువ్విప్పుడు రక్తదానం చెయ్యాల్సింది
సిన్మాహీరోల స్వయంసేవా శిబిరాల్లో కాదు
నందిగ్రామ్ బాధిత రైతులున్న వైద్య శిబిరాలో

**- కె. ఆంజనేయకుమార్**

కొన్నట్టు...." సరిత మూతి ముడుచుకుంది. "అత్తయ్యగారి చీరలేగా? ఆవిడ ఎలాగూ పోయారు. వదినగారు వచ్చిన చుట్టాలు ఊరు చూడటానికి వెళ్ళారు కదా అని....."

రామయ్యకి అర్థమైంది. అతని అమ్మ విడిచిపెట్టిన మంచి చీరలు మూడు. ఆ చీరలు న్యాయంగా అక్కకి చెందాలని రామయ్యకు తెలుసు. ఆ చీరలలో నచ్చినదొక్కటి దాచేయా లనేది సరిత ఉద్దేశమని రామయ్యకి అర్థమైంది. "నీకెందుకే అమ్మ చీర?" ఇష్టం లేకపోయినా మంచం వైపు అడుగులు వేస్తూ అడిగాడు రామయ్య.

"రామ రామ అవేం మాటలండీ?" సరిత అడిగింది. "అత్తయ్యకి గుర్తుగా ఒక చీరైనా వుండవద్దూ?".

ఆ మాటలు విని తనలో తనే నవ్వు కున్నాడు రామయ్య. హఠాత్తుగా అత్తగారి పట్ల పొంగు కొచ్చిన అభిమానం చీర గురిం చేనని అతనికి తెలుసు.

కలసి బ్రతికి నంతకాలం పిల్లి ఎలు కలా కొట్టుకున్నా అత్త గారు పోగానే కోడలు కురిపించే ప్రేమాభి మానాలు,లోకం కోసమే నని,గోల వదిలిపోయిం దనే ఆనందం వల్లనేనని తెలియనిదెవరికి !

"ఒకసారి మంచం మీద కూర్చొని చూడండి.ఈ చీర నాకు నప్పుతుందేమో...."

రామయ్య మంచం మీద కూర్చో లేదు. మంచాన్ని ఆను కుని నిలబడ్డాడు. ఏదో బాధ అతని మనస్సుని తొలిచివేస్తున్నట్లు కనబడింది. అతని కళ్ళ నుంచి జాలు వారిన వెచ్చటి కన్నీటి బింధువులు మంచం మీద రాలాయి. కళ్ళు వొత్తుకొని గట్టిగా నిట్టూర్చాడు రామయ్య.

అతడు తల్లి కోసమే, తయారు చేయిం చిన మంచం అది. కాని, పాపం ! అతని తల్లి ఒకసారి కూడా,ఆ మంచంమీద నడుము వాల్చ లేదు. తల్లి కోసం ఏమి చెయ్యలేక పోయాడని బాధపడుతూ వుంటె, చేసినది కూడ తల్లికి అందలేదనే బాధ రామయ్యది.

తల్లి రామయ్యతో వుండేది కాదు. కూతురుతో వుండేది. రామయ్య సంపాదన అంతంత మాత్రం కనుక, అతనికి ఇబ్బందిగా వుండకూడదని అనుకుంది అతని తల్లి. పైగా కోడలితో సఖ్యత కూడా లేదు. అందువల్ల ఇష్టం లేకపోయినా, కూతురు ఇంటిలోనే రోజులు వెళ్ళబుచ్చుకునేది.

షావుకారు గారింటిలో, ఆగిపోతున్న వాచీకి బ్యాటరి మారుస్తూ వుండగా వచ్చింది రామయ్యకి ఫోను. "అమ్మ నీ దగ్గరకు వచ్చేస్తా నని పోరుతుందిరా." ఫోనులో అంది రామయ్య అక్క. "ఇక్కడే వుండమని ఎంత చెప్పినా వినిపించుకోవటం లేదురా."

రామయ్య ఏమి అనలేదు. అలా వుండి పోయాడు. ఆటో దిగి మెట్లు ఎక్కలేని తల్లి చెయ్యి పుచ్చుకుని జాగ్రత్తగా మెట్లు ఎక్కిస్తుంటే ఎదురింటాయన కిటికీ నుంచి కనబడ్డాడు రామయ్యకి.

"పలకవేమిటిరా?" అక్క అడిగింది. "బాధపడుతున్నావురా? నీ ఆలోచన నాకు అర్థ మైందిరా. అమ్మ మందుల ఖర్చుల గురించేగా నీఆలోచన? ఈయనే ఏదో ఒకటి చూస్తారులే."

చెంపమీద కొట్టినట్లైంది రామయ్యకి. అతని బావగారి ఆదాయం కూడా ఎక్కువయేమి కాదు. ఐనా,అతడు అత్తగారినికూడా పోషిస్తున్నా డంటే...

రామయ్య ఆలోచించాడు.

అతడికి తనకి వున్న తేడా....

అతనిది చాలా విశాల హృదయం. తన తల్లినైనా,. భార్య తల్లినైనా ఒకలాగే చూసే మనస్తత్వం.

"నేను అటు వస్తానక్కా." మాటలు పొడిగించటం ఇష్టం లేని రామయ్య అన్నాడు.

"ఒరేయి, వచ్చే ముందు ఒక నవారు మంచమైనా కొను, అమ్మకోసం మునుపట్లా నేలమీద పడుకుంటే లేవలేకపోతుందిరా అమ్మ."

ఫోను పెట్టేసాడు రామయ్య. అతని మనస్సులో ఆలోచనల సుడిగాలి వీచింది.

తల్లికి, సరితకి ఒక నిముషం కూడా పడదు. పైగా ఆర్థిక ఇబ్బందులు....

అదే మాట అన్నాడు. అక్కతో.

"నేనర్థం చేసుకోగలనురా" అక్క సాను భూతితో అంది." కాని ఏం చెయ్యగల నురా? అమ్మ నాకు బరువైనందున పంపటం లేదు. ఇక్కడ ఇంకా వుండనని పేచీ పెడుతోందిరా."

"అవునురా." స్నానం చేసి జుట్టు వత్తు కుంటూ వచ్చిన రామయ్య తల్లి అంది." నేను మన ఇంటికి వచ్చేస్తానురా, అబ్బాయి."

ప్రపంచానికి జీవితాన్నిచ్చిన సూర్యుడు సముద్రంలోకి జారిపోతున్న సమయంలో తల్లితో ఇల్లు చేరాడు రామయ్య. ఇంటి వసారాలోనే వున్న పడక కుర్చీలో కూలబడింది రామయ్య తల్లి. "నేనిక్కడే నడుము వాలుస్తానురా." ఆమె అంది. గదిలో వాల్చిన నవారు మంచం మీదకి రమ్మని బలవంతం చేసినా, ఆమె కదలలేదు. "నాకు ఇక్కడె బాగుందిరా అబ్బాయి. మంచి గాలి; రోడ్డు చూస్తూ కూర్చోవచ్చు."

రామయ్య మౌనం పాటించాడు. ఊరు చూస్తూ ఆ పడక కుర్చీలో కుర్చోటం తల్లికి ఇష్టమని అతనికి తెలుసు. తండ్రి కూడా ఆ కుర్చీలోనే కూర్చొని సమయం గడిపేవారని గుర్తుకు వచ్చింది అతనికి. అతని తండ్రి ఆ కుర్చీలో వుండగానే కళ్ళు మూసారు కూడా.

అత్తగారు పడకకుర్చీలో కూలబడటం సరితకి అస్సలు నచ్చలేదు. లోపలకు రమ్మని తను ఎన్నిసారులు పిలిచినా రాకపోవటం అత్తగారి పట్ల ఆగ్రహాన్ని రేపింది. నివురు కప్పిన నిప్పులా మనస్సులో దాగి వున్న ద్వేషం రగిలి మోము మీద కనబడింది.

''ఇదేంటిరా, ఇల్లు ఇలా పాడై పోయింది?" చెదపట్టి పొట్టు రాలే దూలాలని చూస్తూ అడిగింది ఆమె.

రామయ్య బదులు పలకలేదు. నిజమే! ఇల్లు బాగా పాడైపోయింది. పెంకులు, అక్కడక్కడ ఊడిపోయాయి. చెద పట్టేసింది. గోడనుంచి పెచ్చులు రాలుతున్నాయి అమ్మకి అది కనబడుతోంది. కాని తన జీవితానికే చెద పట్టిన విషయం తెలియదుకదా అని అనుకొని ఊపిరిపీల్చాడు.

బయట వాన కురుస్తోంది. పడిపోయిన వసారా గోడనుంచి వానజల్లు లోప లకు వచ్చింది.

"ఇల్లు బాగు చెయ్యించ లేక పోతున్నావు కదరా, పిచ్చి సన్నాసి" తల్లిమాటలలో అనంత మైన వాత్సల్యం స్ఫురించింది. "నాకు తెలుసురా, నీ ఇబ్బంది. ఐనా రావటం తప్ప లేదురా."

అప్యాయంగా రామయ్యతలని నిమిరింది ఆమె. చీరకొంగుతో కళ్ళు వత్తుకొని అంది."ఎంతైనా నీవు నాకొడుకురా."చీర కొంగుకి ముడివేసిన ఒక గుడ్డసంచి తీసింది ఆమె.

"ఇదిగోరా, ఇది వుంచు." రెండు వంద రూపాయల నోట్లు రామయ్య చేతిలో పెట్టింది.

"అమ్మా......" రామయ్య గొంతు జీరబోయింది. మాటలు పెదవి దాటలేదు.

"నా డబ్బేరా; నీ కోసమే వుంచాను." అమ్మ అంది. " నీ అక్కకి తెలియక అక్కడ, వారికి వీరికి సహాయం చేసేదాన్నిరా. డబ్బు కోసం నీవు ఇబ్బంది పడుతున్నావని నాకు తెలియదూ?"

అమ్మ ఎప్పుడూ అంతే. పనులు చేస్తూనే వుంటది. చిన్నప్పటినుంచి, రామయ్య ఆ విషయం గమనించేవాడు. తనని అక్కని పెంచడానికి అష్ట కష్టాలు పడుతోందని తెలుసు కున్నాడు. ఐనా, రామయ్య ఏం అడిగినా వద్దని అనేది కాదు ఆమె. చాకలేటు కోసమైనా, పుస్తకాలకోసమైనా, సినిమా కోసమైనా డబ్బు లడిగితే, ఆ గుడ్డసంచి తీసేది. రూపాయి బిళ్ళలు, నోటులు కూడా వుండేవి ఆ సంచిలో. ఆ సంచియే తనకి రిసర్వ్ బ్యాంకని అనుకునే వాడు రామయ్య.

పడకకుర్చీలో జరిగి కూర్చొని, కూతురి ఇంటి విశేషాలు, కూతురి పిల్లల ముచ్చటలు వర్ణించటం ప్రారంభించింది రామయ్యతల్లి. రామయ్య చిన్ననాటి వివరాలు కథలుగా చెప్పింది. తల్లి పాదాల వద్దే చతికిలబడ్డాడు రామయ్య." ఇదేం సోదండి బాబు" అని అనుకొని సరిత గదిలో వేసిన నవారు మంచం మీద వాలింది.

వాన ఉద్రుతమైంది. ప్రకృతికన్ను ఎర్ర చేసింది. ఆకాశం ఉరిమింది. గట్టిగా వీచింది గాలి. గాలికి, వానకి తట్టుకోలేక రామయ్య ఇంటి వంటగది గోడ కూలిపోయింది.

తల్లి పాదాల వద్ద కూర్చొని నిద్ర పోయాడు రామయ్య. తల్లి ఎప్పుడు నిద్ర పోయిందో అతనికి తెలియలేదు. విలయ తాండవ మాడిన గాలిలో తల్లి ప్రాణం విలీన మైనట్టు కూడా తెలియలేదు.

"ఏమండి, మిమ్మల్నే." రామయ్యని కుదిపిలేపింది, సరిత.

కంగారుగా అటు ఇటు చూసాడు రామయ్య. తల్లి చీరలు ఎదురుగా కనబడ్డాయి.

"ఈ చీర నాకు నప్పుతుందేమో నండి." ఒక జరీచీర చేతిలోకి తీసుకొని సరిత అంది. "ఇది మనం కొన్న చీరే."

నిజమే ! ఆరు సంవత్సరాల తరువాత రామయ్య మొన్ననే తల్లి కోసం కొన్నచీర అది!

"మీ అమ్మగారు ఈచీర ఇంకా కట్ట లేదను కుంటా." చీర మడత విప్పుతూ అంది సరిత.

రామయ్య ఆ మాటలు పట్టించు కోలేదు. డబ్బు కోసం ఎవరి వద్దకు వెళ్ళాలనేది, అతని ఆలోచన. "ఏమండి...." చీర మడత విప్పుతూ సరిత గావుకేక వేసింది. "ఏమండి డబ్బు....."

కంగారుగా అటు చూసాడు రామయ్య. చీర మడత నుంచి రెండు అయిదు వందల నోట్లు కింద పడి వున్నాయి.

వొంగి ఆ నోట్లు అందుకున్నాడు రామయ్య. అప్పుడు ఆ నోట్ల మీద అతనికి కనబడినది గాంధీతాత బొమ్మ కాదు, తన తల్లి బొమ్మ !

అవును! తల్లి ఎల్లప్పుడూ రిసర్వ్ బ్యాంకే! డబ్బుకే కాదు, ఆప్యాయతకు కూడా.

